ప్రజాశక్తి
సోమవారం 22 ఏప్రిల్ 2024 8 పేజీలు


తిరుపతి

చిత్తూరు

స్వర్ణముఖిని తోడేస్తున్నారు..

- ఇసుక మాఫియాతో బేజార్
- రాత్రికి రాత్రే సరిహద్దులు దాటుతోంది
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు
- అవినీతికి అడ్డాగా ఇసుక రీచ్‌లు

ప్రజాశక్తి - తొట్టంబేడు

అధికారులకు, అధికార పార్టీ నేతలకు కోట్లు సంపాదించి పెడుతున్న ప్రకతి వనరు ఇసుక. అధికార పార్టీ అండదండలతో కాసుల కక్కుర్తితో ఇసుక బకాసురులు ఖనిజ సంపదను కొల్లగొడుతూ రోజురోజుకూ రెచ్చిపోతున్నారు. స్వర్ణముఖిని తోడేస్తూ రైతులకు కన్నీరే మిగులుస్తున్నారు. ఇసుక బకాసురులకు అంగబలం, అర్థబలం,తో పాటు రాజకీయ, పోలీసుల బలం తోడవడంతో ఇసుక మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. ఇసుక సరఫరాలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం హౌసింగ్ లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకూడదని ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసింది.

అయితే శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రీచ్‌లు అవినీతి అడ్డాగా మారిపోయాయి.

రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దోపిడీని అరికట్టే దిశగా పలు మార్పులు తీసుకొచ్చారు. పేదల ఇంటి నిర్మాణాలకు అనుగుణంగా ఇసుక సరఫరా చేయాలని రీచ్ లను ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వమే స్వయంగా మైనింగ్ సంస్థ ఏపిఎండీసీ ద్వారా ఇసుక తవ్వకాలు జరిపింది. దీని ద్వారా గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వానికి అధిక మొత్తంలో ఆదాయం వచ్చింది. ఒక్క శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కోట్లలో ఆదాయం వచ్చింది. అదే ప్రభుత్వం అప్పటి వరకు ఏపీఎండీసీ ద్వారా నిర్వహిస్తున్న రీచ్ లను పక్కనపెట్టి గత సంవత్సరంలో


S. No. 310299 Prathima Infrastructure Limited
D.No.54-15-4D, 2nd Floor (Part), Indira Arcade, Srinivasa Nagar, Bank Colony, VIJAYAWADA -520008. A.P.
GSTIN : 37AABCP2098P1ZS
DMG Work Order No.: 2143 Sand P1/23-24 2143 Sand P3/23-24
SAND WAY BILL ఇసుక రవాణా పాస్
Date : 11/04/2024
Way Bill No.: వే బిల్ సంఖ్య TIRAVI11/04/99
Time : 7AM ~~AM~~/PM

1.	Name of the Mineral ఖనిజం పేరు	SAND ఇసుక
2.	Delivery Location పంపాల్సిన చిరునామా	Valchastri, KV Puram
3.	Quantity (Metric tons) పరిమాణం (మెట్రిక్ టన్స్)	5
4.	Sand Value ఇసుక ధర	600/-
5.	Total Amount Paid చెల్లించిన మొత్తము	3000/-
6.	Name of the Reach & Stock yard రీచ్ / స్టాక్ డిపో	on route / 7AM
7.	Vehcile Registration Number వాహనం నమోదు సంఖ్య	AP03TL 0823
8.	Driver Name డ్రైవర్ పేరు	Krishnaiah
9.	Driver Contact Number డ్రైవర్ సంప్రదింపు నెంబరు	6300142014
10.	Valid upto ఈ తేదీ వరకు చెల్లుబాటు అవుతుంది	06 PM

E.& O.E.
Signature of the Issuing Authority
జారీ చేసే అధికారి యొక్క సంతకం
Note :
1. Over print in any form in the waybill makes it invalid
2. The waybill shall be issued in Duplicate
3. The Driver Shall carry the original waybill issued
4. The Vehicle driver shall produce the waybill to any authorised authority for the Checking purpose
5. The sale price of Sand higher than the Approved sand sales price by the Government shall be penalized by means of a penality upto Rs. 2,00,000/- (or) imprisonment upto 2 years. Please contact Special Enforement Bureau (SEB) Control Room No. 9491030853 for Complaints

పారదర్శకంగా టెండర్లు పిలిచి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్న జేపీ వెంచర్స్ లిమిటెడ్ వారికి ఇసుక తవ్వకం నిర్వహణ బాధ్యతలు అప్పగించింది. అయితే గతంలో ఇసుక రీచ్ నిర్వహణ బాగానే ఉంది. స్థానిక ప్రధాన నాయకుడికి భయపడి బాధ్యతలు తీసుకున్న జెపి వెంచర్స్ వాళ్లు రీచ్ లు ప్రారంభించ లేదు. శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం, తొట్టంబేడు మండలంలోని కనపర్తి, పెన్నులపాడు సంబంధించి మూడు రీచ్‌లను ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఏ ఒక్క రీచ్ ఓపెన్ కాలేదు. ప్రస్తుతం ఓ 'పెద్దాయన' అనుచరగణం అనధికారికంగా రీచ్‌లు నిర్వహిస్తోంది. టైం మార్పు చేసి ఒకే బిల్లు రెండు ట్రాక్టర్లకు వేసి అక్రమంగా డబ్బులు తీసుకుని సరిహద్దులు సైతం దాటేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులకు ఒక్కో ట్రాక్టర్ నెలకు పదివేల

2లో

ఓటు హక్కును వినియోగించుకుందాం

- సెల్ఫీ బూత్ పాయింట్‌లో ఫొటో, బైక్‌ర్యాలీ
- ప్రజాస్వామ్య పండుగలో భాగస్వామ్యమవుదాం
- ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పిలుపు

వార్త సెంటర్‌స్ప్రెడ్‌లో..

ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి

'బి'ఫారాలు అందుకున్న టిడిపి అభ్యర్థులు

వార్త సెంటర్‌స్ప్రెడ్‌లో..
చంద్రబాబు చేతుల మీదుగా బి-ఫారం అందుకుంటున్న మురళీమోహన్

నేడే పోస్టల్ బ్యాలెట్‌కు తుది అవకాశం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఆఖరి అవకాశం కల్పిస్తున్నట్లు చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు - 2024 కి సంబంధించి ఎన్నికల విధులకు కేటాయించిన అధికారులు, సిబ్బందికి జిల్లాలో ఓటు హక్కు ఉన్నట్లయితే వారి ఓటు హక్కును వినియోగించు కునేందుకు పూరించిన ఫారం -12 (పోస్టల్ బ్యాలెట్) ను ఈ నెల 23వ తేదీ లోపు హెచ్ఓడి లు జిల్లా కలెక్టర్ కు అందజేయాలన్నారు. ఈనెల 22 వరకు ఉన్న అవకాశాన్ని మరో రోజు పొడిగించి 23 వ తేదీ వరకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. అత్యవసర సేవలు అందించే విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఫారం 12- (డి) ని పూరించి అందజేయాలన్నారు. ఇతర జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది జిల్లాలో విధులు నిర్వహిస్తుంటే ఫారం -12, అనెగ్జర్ (ఇ)ను సమర్పించాలన్నారు.

అభ్యుదయ 'అమ్మ'దే విజయం

'అమ్మ ముచ్చట్లు' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

అభ్యుదయానికి, సంప్రదాయానికి మధ్య అమ్మ ఎపుడూ నలిగిపోతుందని, చివరకు అభ్యుదయ అమ్మే విజయం సాధిస్తుందని వక్తలు ఉద్ఘాటించారు. అమ్మల చరిత్ర ఉన్నంత కాలం 'అమ్మ ముచ్చట్లు' ఉంటాయన్నారు. 'అమ్మ ముచ్చట్లు ' పుస్తకావిష్కరణ సభ వేమన విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. సీనియర్ జర్నలిస్టు రాఘవశర్మ రచించిన 'అమ్మముచ్చట్లు' పుస్తకాన్ని ప్రముఖ నటులు కాకరాల, ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్ ఆకుల మల్లేశ్వరరావు సమక్షంలో ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి కాంతి నల్లూరి పుస్తకాన్ని సమీక్షించారు. అమ్మలోని అభ్యుదయవాదికి, సంప్రదాయవాదికి మధ్య నిత్యం ఘర్షణ జరుగుతుంటుందని, అభ్యుదయ వాదే ఎపుడూ గెలుస్తుంటుందన్నారు. నిత్యం ప్రశ్నిస్తూ, తర్కిస్తూ, ఘర్షణ పడుతూ మన మధ్యే అమ్మ ఉంటుందన్నారు. పని సంస్కృతికి అమ్మ ప్రతీక అన్నారు. పుస్తకం చదువుతుంటే సమాజం కోసం వీరేశలింగం, కొడవలిగంటి, శ్రీపాద ఎంత కష్టపడ్డారో తెలుస్తుందన్నారు.

ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడుతూ అమ్మ ముచ్చట్లు గతంలోకి తొంగి చూసేలా ఆకస్తికరంగా ఉందన్నారు. పదచిత్రాలు, భావచిత్రాలు బాగున్నాయన్నారు. సాహితీవేత్త డాక్టర్ డి.ప్రేమావతి మాట్లాడుతూ అమ్మ విమలమ్మకు ధైర్యం, శక్తి ఎక్కువేనని ప్రశంసించారు. అటవీ రేంజ్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జన్మకు మూలమైన అమ్మను అనాధాశ్రయాల్లో ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ చిత్రకళాకారిణి కిరణ్‌కుమారి, డాక్టర్ బాలాజి, డాక్టర్ గాయత్రి పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణముఖిని తోడేస్తున్నారు

రూపాయల చొప్పున సమర్పిస్తున్నారని తెలుస్తోంది. స్థానిక పోలీసు స్టేషన్‌లకు నెలకు ఐదువేల రూపాయలు వెళ్లిపోతుంటాయి. నిరుపేదలకు ఇసుక ఫ్రీగా తోలుకోవచ్చని జగన్ ప్రభుత్వం చెప్పింది. అయితే వారికి మాత్రం ఇసుక లేనేలేదు. అనధికారికంగా రూ.4000-4,500 ట్రాక్టర్‌కు ఇచ్చేస్తే మాత్రం ఇసుక ఎంత దూరమైనా అవలీలగా హద్దులు దాటేస్తుంది. ఒక్కో రీచ్‌లో ఒక్కో నాయకుడు మకాం వేసి రేయింబవళ్లు ఇసుకను స్వర్ణముఖి నుంచి లోడేస్తూ, నెలనెలా అధికారులకు మామూళ్లు నింపేస్తూ, అక్రమార్కుల బండ్లు రోడ్లపై ఉరకలు పెడుతున్నాయి. పంట పొలాలకు వేసుకున్న బోరు పైపులు సైతం వీటికంద పడి పగిలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒక రోజుకు ఒకే బిల్లుతో రెండు ట్రాక్టర్లు తోలుకోవచ్చని స్వయానా సెబ్ అధికారులే దగ్గరుండి కథ నడిపిస్తుడడంతో పోలీసు స్టేషన్ ఇసుకాసురులకు కేంద్రంగా మారిందన్న చర్చ నడుస్తోంది. ఎవరైనా స్థానికులు ఫిర్యాదు చేసినా అలా వెళ్లి ఇలా వచ్చేస్తున్నారని, తర్వాత ఫిర్యాదు చేసిన వారి భరతం పడుతున్నారని తెలుస్తోంది. గతంలో చిట్టతూరు ఏరు సమీపంలో నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు 40వేలు తీసుకుని వదిలేశారని సమాచారం. ఇసుకాసురులు అక్కడకక్కడా గ్రామాలకు దూరంగా ఇసుక డంప్ చేసి రాత్రికి రాత్రే లారీలతో ఇతర రాష్ట్రాలకు సరిహద్దులు దాటించేస్తున్నారు. వారం రోజుల క్రితం మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టుకుని చేతులు తడపడంతో పట్టుకొచ్చిన ట్రాక్టర్లును వదిలేస్తున్నారు. ఇది శ్రీకాళహస్తిలో ఎక్సైజ్ అధికారుల తీరు. ఏదిఏమైనా శ్రీకాళహస్తిలో ఇసుక రీచ్‌లు అధికార పార్టీకి, ఎక్సైజ్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.

ఫార్వర్డ్ స్కూల్ 4వ వార్షికోత్సవ సందడి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక రామ్‌నగర్ కాలనీలోని ఫార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నాలుగవ వార్షికోత్సవం స్కూల్ ఆవరణంలో ప్రిన్సిపాల్ భాస్కర్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ప్రత్యేక ఆకర్షణగా జబర్దస్త్ యాంకర్స్ హరిప్రియ, ప్రవీణ్ సందడి చేశారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో రాణించేలా తమ పాఠశాల ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భాస్కర్ తెలిపారు.

24న పలమనేరు కాంగ్రెస్ అభ్యర్థి

శివశంకర్ నామినేషన్

ప్రజాశక్తి- పలమనేరు: ఈనెల 24వ తేదీ బుధవారం పలమనేరు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ 24వ తధుదయం 8.30గంటలకు స్థానిక గుండిబావి నుంచి ర్యాలీ ప్రారంభమై పద్మశ్రీ సర్కిల్ వరకు జరుగుతుందన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో 12 గంటలకు నామినేషన్ పత్రాలను ఆర్వోకు అందజేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కూటమి అభ్యర్థులకే బ్రాహ్మణ సంఘాల మద్దతు: అజయ్ కుమార్

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చే బాధింపబడ్డ బ్రాహ్మణులందరం కలిసి కూటమి అభ్యర్థులకే మద్దతుగా నిలవాలని నిర్ణయించుకున్నామని బ్రాహ్మణ సంఘాల నాయకుడు కొత్తపల్లి అజయ్ కుమార్ స్పష్టం చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు రుణాలు ఇచ్చి వారి అభివద్ధికి బాటలు వేశారన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాంప్రసాద్, వెంకటరామరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘాల నాయకులు

సిఐపై చర్యలు తీసుకోవాలి: రెడ్డి శేఖర్ రాయల్

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

కబ్జాదారులతో కలిసి బాధితునిపై దురుసు ప్రవర్తనకు ఒడిగట్టిన రేణిగుంట సీఐ మల్లికార్జున పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నిర్వాహకులు రెడ్డి శేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేణిగుంట పంచాయతీ కరకంబాడి గ్రామ లెక్క దాఖలా 1930, 1931ఖాతాలలోని సర్వేనెంబర్ 170/3ఎ1, 170/3ఎ2 లో 13-1/2 సెంట్ల స్థలాన్ని విశ్వనాథరావు శ్రీనివాసరావు వద్ద నుండి గత ఏడాది ఫిబ్రవరిన తమను ఆశ్రయించిన బాధితుడు సురేంద్రనాథ్ కొనుగోలు చేసి అతని కుమారుడు రోహిత్ కుమార్ పై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్నారు. అయితే సదరు స్థలం వెనుక వైపు ఉన్న నరసింహనాయుడు, వరలక్ష్మి, తోటకూర వెంకటరత్నం, బాలాజీ, జగన్నాథం అనే వ్యక్తులతో కలిసి స్థలాన్ని తమకు విడిచిపెట్టాలని ఒత్తిళ్లు తెస్తుండడంతో గత ఏడాది మార్చిన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే సదరు ఫిర్యాదుపై పోలీసులు ఏ చర్యలు తీసుకోలేదన్నారు. ఈనెల ఏప్రిల్ 17వ తేదీన రాత్రి సమయంలో సురేంద్రనాథ్ కు చెందిన స్థలంలో నిర్మించిన షాపులలో సిమెంటు, సిమెంటు రేకులను దించుతుండగా పోలీసులు అడ్డుకొని దురుసుగా ప్రవర్తించారన్నారు. రోహిత్ కుమార్ ను కొట్టి బలవంతంగా జీపులోకి ఎక్కించి పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు. బాధితుడు సురేంద్రనాథ్ మాట్లాడుతూ తాను కొన్న స్థలంను ఎలాగైనా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారులను, వారికి సహకరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సావిత్రమ్మ, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముస్లిం దంపతులపై దాడి నీతిమాలిన చర్య..!

ప్రజాశక్తి - రామకుప్పం: మండలంలోని 89పెద్దూరుకు చెందిన వైసిపి నాయకులైన ఓ ముస్లిం కుటుంబం పై దాడికి పాల్పడటం నీతిమాలిన చర్య అని టీడిపి నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం టీడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు నామినేషన్ ర్యాలీకి 89 పెద్దూరు నివాసి నస్రుల్ వచ్చారన్న కక్షతో ... వైసీపీ నాయకులు ఆయన్ని, ఆయన భార్యను ఇంటి నుండి బయటకు లాగి నానా దుర్భాషలాడి వారినీ చంపే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. వారు భయాందోళనలతో.. ప్రాణం గుప్పెట్లో పెట్టుకుని ఉన్నారని తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో ముస్లిం సహోదరులు ఏకధాటిగా టిడిపినీ ఆదరిస్తున్నారన్న అసూయ, ద్వేషాలతో కుప్పం నియోజకవర్గ ముస్లిం మైనార్టీలను భయభ్రాంతులకు గురి చేసి తన వైపు తిప్పుకోవచ్చని చూస్తే ముస్లింలు ఎవరూ భయపడేవారు లేరన్నారు. వైసిపి ఇంచార్జీ భరత్ ఇటువంటి నీచపు ఆలోచనలు మానుకోవాలని హితవు పలికారు. రానున్న ఎన్నికల్లో ఇలా భయభ్రాంతులకు గురి చేసి గెలవచ్చనే దురుద్దేశం పగటి కలను మర్చిపోవాలన్నారు. కుప్పం నియోజకవర్గ ముస్లిం ప్రజలు వివేకవంతులు అని, వైసీపీ నాయకుల ఆగడాలకు, దౌర్జన్యాలకు ఎవరు భయపడరన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్‌కు తప్పకుండా గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. పోలీసులు స్థానిక అధికార పార్టీ అండదండలతో కేసును నీరుగార్చాలని ప్రయత్నాలు చేస్తున్నారని బాధ్యులైన వారిపై వెంటనే 307 సెక్షన్ల కింద కేసు బుక్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయరెడ్డి, మాజీ జెడ్పిటిసి మునుస్వామి మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్, సర్దార్, ఆన్సర్, నియ్యు, సలాం సాబ్, క్లస్టర్ ఇంచార్జ్ రఫీ, ఆదిల్, చాంద్ బాషా, నిసార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి వైసిపిలోకి చేరికలు

ప్రజాశక్తి- పెద్దపంజాణీ

మండలంలోని రాయలపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన రాయలపేట, చెన్నారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 12 తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాల వారు ఎంపీ రెడ్డప్ప సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని వైఎస్సార్ సీపీలో చేరినట్లు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. ఆదివారం మండలంలోని పంచాయతీ ఎమ్మెల్యే ఎంపీ పర్యటించారు. రాష్ట్రంలో స్థానికంగా చేసిన అభివృద్ధి సంక్షేమం మెచ్చి ఇదే పరిపాలన మళ్ళీ రాష్ట్రంలో కొనసాగించుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుని జగనన్నను సీఎం చేసుకోవడంలో బాగంగా స్థానికంగా ఎమ్మెల్యే వెంకటేగౌడకి మద్దతు



తెలియజేశారు. ఎంపీపీ రెడ్డెప్ప, నాయకులు కృష్ణమూర్తి, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, బాగారెడ్డి పాల్గొన్నారు.

సిఆర్ కండ్రిగలో

వడదెబ్బకు కూలీ మృతి

ప్రజాశక్తి -వెదురుకుప్పం

చిత్తూరు జిల్లా వెదురుకుప్ప మండలం వెదురుకుప్పం పంచాయతీ చిన్నమ్మ రెడ్డి కండ్రిగ (సిఆర్ కండ్రిగ) దళితవాడకు చెందిన బొమ్మసముద్రం నాగరాజా (57) ఆదివారం ఉదయం కూలి పనికి వెళ్లి ఎండ తీవ్రతకు అస్వస్థకు గురై సొమ్మసిల్లి పడిపోయాడు. గమనించిన స్థానికులు 108 వాహనంలో పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. హాస్పిటల్లో మృతిచెందినట్లు పి హెచ్ సి సిబ్బంది తెలియజేశారు. మృతునికి నలుగురు కొడుకులు. భార్య ఏడాది క్రితం మృతిచెందింది.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై కేసు నమోదు..!

ప్రజాశక్తి - రామకుప్పం: ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినాన్ని నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసినట్లు రామకుప్పం ఎస్సై శివకుమార్ తెలిపారు. శనివారం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పబ్లిక్ ప్లేస్ లో జరిపినందుకు రాజుపేట గ్రామానికి చెందిన నారాయణ మరియు 6 మంది టీడీపీ వ్యక్తులపై ఎంసీసీటీం వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఉరితాడుల్లా విద్యుత్ బిల్లులు : రవినాయుడు

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం)

అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తానని మాట తప్పి ఏ అర్హత ఉందని సిద్ధం యాత్రతో జనంలో తిరుగుతున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు ప్రశ్నించారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా విద్యుత్ బిల్లులు ఉరితాడులకు చుట్టి మీడియా ముందు ప్రదర్శించారు. అధికారంలోకి వచ్చాక ఎనిమిదిసార్లు పెంచారన్నారు. నుదిటిపై స్టిక్కర్ తీయకుండా ప్రజల్లో సానుభూతి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సిద్ధం బస్సు యాత్రలో విద్యార్థి దీవెన డబ్బు రాలేదని సిఎం ఎదుట నినదించిన విద్యార్థులను సస్పెండ్ చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆర్పి శ్రీనివాసులు, శ్రీను యాదవ్, కష్ణ యాదవ్ పాల్గొన్నారు.

ఉరితాడును చూపుతున్న రవి నాయుడు

నాటు సారా ఊట ధ్వంసం

ప్రజాశక్తి -సోమల: ముందస్తు సమాచారంతో పోలీసులు నాటు సారా స్థావరాలపై ఆదివారం దాడులు నిర్వహించి 750 నాటు సారా ఊటను ధ్వంసం చేయడంతో పాటూ 25 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకట నరసింహులు కథనం మేరకు..సోమల మండలం తమ్మి నాయుని పల్లి పంచాయతీ పేగలవారిపల్లె అటవీ ప్రాంతంలోని గుండు మీద గుండు వంక సమీపంలో నాటు సారా కాస్తున్నారని అందిన సమాచారం మేరకు ఎస్ఐ వెంకట నరసింహులు సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 750 లీటర్ల సారా ఊటను గుర్తించారు. పక్కనే పొదల మాటున 25 లీటర్ల నాటు సారాను గుర్తించి స్వాధీనం చేసుకొని నాటు సారా తయారీ కోసం ఏర్పాటు చేసుకున్న డ్రమ్ములు, కడవలు, పాత్రలను ధ్వంసం చేశామని తెలిపారు. కాగా పెద్ద ఉప్పరపల్లె గ్రామానికి చెందిన మునిరెడ్డి నాటు సారా తయారీ చేస్తున్నాడని సమాచారం అందిందని తాము తయారీ స్థావరం వద్దకు వెళ్లే లోపు మునిరెడ్డి పరారయ్యాడని ఎస్ఐ తెలిపారు. నాటు సారా తయారు చేయడం, అమ్మడం చట్టరీత్యా నేరమని అలా ఎవరైనా తయారుచేస్తున్నట్లు గాని, అమ్ముతున్నట్లుగాని పోలీసులకు సమాచారం ఇస్తే సమాచారం ఇచ్చిన వారి పేరు వివరాలను గోప్యంగా ఉంచి నాటు సారా అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నాటు సారా ఊటను,
డ్రమ్ములను ధ్వంసం చేస్తున్న పోలీసులు

గాయపడిన మహిళ మృతి

చికిత్స పొందుతూ
మృతి చెందిన ఈశ్వరమ్మ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని నెమ్మల్లగుంట పల్లిలో ఈ నెల ఐదవ తేదీ ఇరు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడిన మహిళ బోడిరెడ్డి ఈశ్వరమ్మ (74) తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం ఉదయం మృతి చెందినట్లు చంద్రగిరి సిఐ రామయ్య తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. ఈ నెల ఐదవ తేదీ జరిగిన దాడిలో ఈశ్వరమ్మ తలకు తీవ్ర గాయం కావడం తో 15 రోజులుగా తిరుపతి రుయాస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం మృతి చెందడంతో దాడికి పాల్పడ్డ వారిపై హత్యా కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ పరిశీలనలో స్థానిక ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దాడిలో గాయపడ్డ పాస్టర్ మనోజ్‌కుమార్

విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

ప్రజా శక్తి -సదుం : విద్యుత్ షాక్ కారణంగా యువ రైతు బలైన సంఘటన ఆదివారం సదుంలో చోటుచేసుకుంది. తాటిగుంట పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రగుంట్ల పల్లి గ్రామంలోని కే. వెంకటరమణ కుమారుడు కే.అనిల్ కుమార్ (29) శనివారం రాత్రి వరి పంటకు నీళ్ల వదలడానికి వెళ్లాడు. విద్యుత్ మోటారు వదిలే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. చుట్టుపక్కల పంట పొలాల్లో ఉన్న రైతులు ఇది గమనించి, పరుగున వెళ్లి అతని కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే అతను మరణించాడని రైతులు గమనించి, విద్యుత్ సరఫరా నిలిపివేశారు. విగతజీవిగా పడి ఉన్న అనిల్ కుమార్ మృతదేహాన్ని రైతులు అతని ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సదుం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సదుం పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతనికి భార్య, రెండు సంవత్సరాల కుమార్తె, మూడు రోజులు వయసు గల ఆడబిడ్డ ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఇతని మృతితో కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు. సదుం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన
రైతు కె అనిల్ కుమార్

సచివాలయ కన్వీనర్ గా ప్రభాకర్

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని కొత్తవీరాపురం సచివాలయ కన్వీనర్‌గా ఆర్కాడు ప్రభాకర్‌ను నియమి స్తున్నట్లు ఏర్పేడు మండల ఇన్‌ఛార్జి గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి, ఏర్పేడు మండల వైసిపి అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ పంచాయతీలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రభాకర్ తెలిపారు. ఆయన గతంలోనే వాలంటీరుగా సేవలందించారు.

పాస్టర్‌పై దాడి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సెయింట్ పీటర్ పాల్ లూథరన్ చర్చిలో పాస్టర్‌గా పని చేస్తున్న మనోజ్ కుమార్‌పై కొంత మంది దాడిక పాల్పడ్డ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. దీం తో ఆయన ప్రభుత్వా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ గూడూరు సెయింట్ పాల్ లూథరన్ చర్చిలో గత నెల నుండి పాస్టర్‌గా సేవ చేస్తున్నానని , కొంతమంది గతంలో తనపై దాడి చేయడంతో మార్చి 17 వ తేదీ గూడూరు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, వారిపై కేసు నమోదు చేశారని తెలిపారు. ఆదివారం చర్చి లో ప్రార్థనల కోసం వెళ్లగా ఉదయం సుమారు 8.50 గంటల ప్రాంతంలో స్టాలిన్ , డేవిడ్ కిరణ్, విజయకుమార్ , రాజయ్య , ప్రదీప్ స్వర్ణ , స్టెల్లా , కమలమ్మ తనపై దాడి చేశారని పేర్కొన్నారు. 'మా మీదే కేసు పెడతావా..?' అని అసభ్యకర పద జాలంతో దూషిస్తూ దాడి చేశారని పేర్కొన్నారు. 'మరొక సారి చర్చి వద్ద కనిపిస్తే చంపేస్తాం' అని బెదిరించారన్నారు. సంఘ సేవా చేసుకొనే తనను పోలీసు అధికారులు కాపాడాలని కన్నీటి పర్యంతమయ్యాడు.

వాకర్స్ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుత్తూరు రూరల్ మండలం గట్టులో గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్ గట్టు చెంగయ్య. దంపతులు జ్ఞాపకార్థం గా వారి కుమారులు గట్టు మోహన్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం తిరుపతికి చెందిన రుయాస్పత్రి, సిమ్స్‌కు చెందిన డాక్టర్లు, పుత్తూరు పట్టణ డాక్టర్లు డాక్టర్ శ్రీధర్ రాజు, సుభాషిణి, డాక్టర్ ఆరుముగం, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కెకెసి కళాశాల హోమియోపతి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం రోగు లకు గట్టు మోహన్ సహ కారంతో భోజ నాలు ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎల్ మూర్తి, కార్యదర్శి ముని కృష్ణయ్య, డిస్టిక్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, గుణశేఖర్ రెడ్డి, గోపికృష్ణ, కె కుప్పయ్య శెట్టి, కె నరసింహారావు, రఘునాథరెడ్డి, శ్రీనివాసులు నాయుడు గట్టు శివ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులు

మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సిరాజ్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీకాళహస్తికి చెందిన మైనార్టీ సెల్ నాయకుడు షేక్ సిరాజ్ బాషా నియమి తుల య్యారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యా లయం మైనార్టీ సెల్ విభాగానికి నూతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదివరకే మైనారిటీ సెల్ కార్యదర్శిగా ఉన్న సిరాజ్ బాషాను ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. సిరాజ్ బాషా గతంలో గుంతకల్లు రైల్వే బోర్డు మెంబర్ గా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ గానూ కొనసాగు తున్నారు. ఈ క్రమంలో సిరాజ్ బాషా సేవలను గుర్తించి వైసిపి అధిష్టానం మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిం చడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. తనకు పదవి రావడం పట్ల సిరాజ్ బాషా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి, సంక్షేమం

పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : టిడిపితోనే గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యం అవుతుందని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి మాధవయ్య పేర్కొన్నారు. ఈ పార్టీలో చేరిన పుత్తూరు రూర ల్ మండలం గోపాలక్రిష్ణాపురం మాజీ వైస్ సర్పంచ్, వార్డు మెంబరు, వైసీపీ కార్యకర్తలు టిడిపి కూటమి పుత్తూరు రూరల్ మండలం గోపాలకృష్ణ పురానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ రామయ్య, వార్డు మెంబర్ సురేష్ , వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా మాధవయ్య మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయని, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించ డానికి టిడిపి కూటమి అభ్యర్థి భాను ప్రకాష్ శ్రమిస్తారన్నారు. వైసీపీ ప్రభుత్వం లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని విమర్శించారు. ఉన్న ఎన్నికల్లో అందరూ కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా గాలి భాను ప్రకాష్‌ని, ఎంపీగా దగ్గుమళ్ల ప్రసాద్‌ని గెలిపించు కోవాలని కోరారు.

గంజి మాధవయ్య సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

టిడిపిలో చేరిక

మాజీ వైస్ సర్పంచ్ ఇ.రామయ్య, వార్డు మెంబర్ ఇ.సురేష్, వైసీపీ కార్యకర్తలు టి చిన్ని, పి.కాంతారావు, టి నైనప్ప, ఎ అశోక్, ఎ కనకయ్య, కె మురగయ్య, కె మణి, నాధముని, టి రాంప్రసాద్ టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ టిడిపి అధ్యక్షుడు డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎ బాలాజీ, టిడిపి నాయకులు పాండు రంగయ్య, చిన్నా, గంగాకుమార్, గంగయ్య, మునిలక్ష్మమ్మ పాల్గొన్నారు.

In The Court of The IV Additional District Judge of Tirupati
I.A.No.21/2023, O.S.No.18/2023
Smt.S.N.Bhagyalakshmi & Others ...Petitioners/Plaintiffs
Vs
S.K.Brahmanandam & another ...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.2

R2) Smt Swarnalatha, D/o Late S.Kannaiah Shetty, r/at Nagari Village & Mandal, Chittoor District

Please take notice that the Petitioners filed the above petition for appoint court official receiver to collect the rents of the suit schedule properties against you and the Hon'ble court was pleased to order notice to you, to appear before this Hon'ble court on 10.05.2024 at 10.30 A.M. through the counsel or in person and file your objection if any, falling which the petition will be decided ex-parte.

Hearing Date: 10.05.2024
By Order of the Court
R.SUBBARAYUDU
Advocate for Petitioners/Plaintiffs

మహారాజశ్రీ తిరుపతి 10వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
జి.ఓ.పి.నెం.76/2024
ఆదం నాగిరెడ్డి మరియు ఆయన మైనర్ కుమారుడు ఆదం బానుచంద్రారెడ్డి ...పిటీషనర్స్
Vs
నిల్ ...ప్రతివాదులు

జనరల్ నోటీసు

పై ఓ.పి. నందు 1వ పిటీషనర్‌కు ఆదం లక్ష్మీరాజేశ్వరి భార్యగా, 2వ పిటీషనర్ ఎ.భానుచంద్రారెడ్డికి కుమారుడు గాను ఉంటున్నారు. సదరు 2వ పిటీషనర్‌కు తిరుపతి జి.ఎస్.ఆర్. ఎడ్యుకేషన్ సొసైటీ, అవిలాల నందు 5వ తరగతి చదువుచున్నారు. సదరు 1వ పిటీషనరుకు పిటీషన్ షెడ్యూలులోని 1వ అయిటం సర్వే నెం.72/1బి నందు 40 సెంట్లు భూమి డాక్యుమెంట్ నెం.2651/2013, తేది. 30.03.2013 అనురిజిష్టర్ పార్టీషన్ (కుటుంబ పాలి భాగ పరిష్కారం) ద్వారా వచ్చినది. సదరు ఓపి లోని 1వ అయిటం 1వ పిటీషనర్, 2వ పిటీషనర్ పైన గిఫ్ట్ సెటిల్ మెంట్ డీడ్ 31.03.2017 తేదీన ఇచ్చియున్నారు. పిటీషన్ షెడ్యూల్‌లోని 2, 3 అయిటంలను డాక్యుమెంట్ నం.3887/ 2016 తేది 03.09.2016గా మైనర్ పేరుతో మైనర్‌కు గార్డియన్‌గా 1 పిటీషనరు రిజిష్టర్ సేల్ డీడ్ ద్వారా విక్రయించుకొన్నారు. అప్పటి నుండి సదరు 2వ మైనర్ పిటీషనర్ పైన అన్ని గవర్నమెంట్ రికార్డుల యందు మార్పించియున్నారు. సదరు మైనరు 2వ పిటీషనర్ చదువుల నిమిత్తము పిటీషన్ షెడ్యూలులోని భూమిని ఎవ్వరికైననూ అమ్మివేసి సదరు అమ్మగా వచ్చిన పైకమును ఏదేని నేషనల్ బ్యాంకు నందు డిపాజిట్ చేసి సదరు వడ్డీ పైకము చదువులకు ఉపయోగించ వలసియున్నందున కోర్టుద్వారా పర్మిషన్ కొరకు పై ఓ.పి.ని దాఖలు పరచియున్నారు. సదరు భూమిని అమ్మివేయుటలో ఎవ్వరికైనా ఏలాంటి అభ్యంతరములు ఉన్న యెడల తేది. 16.05.2024 ఉదయం 10.30 గం॥ నేరులో గాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల సదరు ఓపి పరోక్షముగా తీర్మానించబడును.

కోర్టు ఉత్తర్వుల మేరకు
బి.పద్మనాభం, అడ్వకేట్, తిరుపతి

మహారాజశ్రీ గూడూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 8 OF 2024
Eedara Srinivasa Rao ....Petitioner
Vs
1. Yaddala Srikanth Reddy @ Srikanth @ YaddalaSrinadh Reddy
2. YaramakaSubbamma alias YaddalaSubbamma
3. DevaramSujathamma
4. YaddalaVijayamma
5. Yaddala Sundhakar Reddy
6. Darsi Venkata Sai Dinesh
7. BayyaJeswanth .....Respondents

పిటిషనరు 1వ రెస్పాండెంట్‌ను insolvent గా డిక్లేర్ చెయ్యమని కోరుచూ పిటిషను దాఖలు చేసియున్నందున ఇందు విషయమై మీకు ఆక్షేపనలున్నయెడల మీరు 07.05.2024 తేదిన 10.30 గంటలకు యీ కోర్టులో మీరు స్వయముగా గాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టువారితో మనవి చేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

ఇట్లు,
చిల్లకూరు రఘునాథరెడ్డి,
పిటిషనరు తరపు న్యాయవాది.

In The Court of The IV Additional District Judge of Tirupati
O.S.No.18/2023
Smt.S.N.Bhagyalakshmi & Others ...Plaintiffs
Vs
S.K.Brahmanandam & another ...Defendants

NOTICE TO DEFENDANT NO.2

D2) Smt Swarnalatha, D/o Late S.Kannaiah Shetty, r/at Nagari Village & Mandal, Chittoor District

Please take notice that the plaintiffs filed the above suit for partition against you and the Hon'ble court was pleased to order summons to you, to appear before this Hon'ble court on 10.05.2024 at 10.30 A.M. through the counsel or in person and file your objection if any, falling which the petition will be decided ex-parte.

Hearing Date: 10.05.2024
By Order of the Court
R.SUBBARAYUDU
Advocate for Petitioners/Plaintiffs

In The Court of The IV Additional District Judge of Tirupati
I.A.No.20/2023, O.S.No.18/2023
Smt.S.N.Bhagyalakshmi & Others ...Petitioners/Plaintiffs
Vs
S.K.Brahmanandam & another ...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.2

R2) Smt Swarnalatha, D/o Late S.Kannaiah Shetty, r/at Nagari Village & Mandal, Chittoor District

Please take notice that the Petitioners filed the above petition for grant ad interim ex-parte injunction the suit schedule properties against you and the Hon'ble court was pleased to order notice to you, to appear before this Hon'ble court on 10.05.2024 at 10.30 A.M. through the counsel or in person and file your objection if any, falling which the petition will be decided ex-parte.

Hearing Date: 10.05.2024
By Order of the Court
R.SUBBARAYUDU
Advocate for Petitioners/Plaintiffs

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
సోమవారం 22 ఏప్రిల్ 2024

సార్వత్రిక రణభేరి

కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్: బంగారుపాళ్యం మండలంకి చెందిన పలువరు మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు పిబి లక్ష్మీప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో తగ్గువారిపల్లికి చెందిన గ్రామస్తులు, అత్యధికంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ బాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాదర్‌బాషా, ఫాజులుద్దీన్, అశ్రత్, కౌష, యాస్మిన్, నయిన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామస్తులు

'బి'ఫారాలు అందుకున్న టిడిపి అభ్యర్థులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థులు ఆదివారం విజయవాడలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 'బి'ఫారాలు అందుకున్నారు. చిత్తూరు జిల్లా నుంచి చిత్తూరు గురజాల జగన్మోహన్‌రావు, పూతలపట్టు డాక్టర్ మురళీమోహన్, జీడీనెల్లూరు డాక్టర్ థామస్, నగిరి గాలి భానుప్రకాష్, చిత్తూరు ఎంపి అభ్యర్థి దుగ్గిమళ్ల ప్రసాద్‌రావు అందుకున్నారు. తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్‌రెడ్డి, సూళ్లూరుపేట నెలవల విజయశ్రీ, వెంకటగిరి వి.లక్ష్మీప్రియ బదులు తండ్రి రామకృష్ణ అందుకున్నారు. అలాగే గూడూరు పాశం సునీల్‌కుమార్, సత్యవేడు ఆదిమూలం,

సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు ఒకేసారి చంద్రబాబు చేతుల మీదుగా జిల్లాకు చెందిన వారంతా బిఫారాలు అందుకున్నారు. పలమనేరు, పుంగనూరు అభ్యర్థులు తీసుకోవాల్సి ఉంది. తిరుపతి ఎంపి స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించారు. తిరుపతి అసెంబ్లీ జనసేనకు ఇచ్చారు.

మరోసారి గెలిపించండి: వెంకటే గౌడ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పలమనేరు ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇచ్చి గెలిపించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ కోరారు. ఆదివారం బైరెడ్డిపల్లి మండలం నెల్లిపట్ల పంచాయతీలో ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వెంకటే గౌడ మాట్లాడుతూ నియోజకవర్గంతో పాటు బైరెడ్డిపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, మరింత అభివృద్ధి సాధించాలంటే ప్రజలు మళ్లీ మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వైసీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంపీపీ రెడ్డెప్ప, జెడ్పీటీసీ కేశవులు, వైస్ ఎంపీపీ రూపాజయకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ కొట్టేనా..

• పూతలపట్టు అభ్యర్థుల విజయంపై ఉత్కంఠ • నువ్వా నేనా అన్నట్టు ప్రచార పర్వం

సీన్ మారేనా...

సార్వత్రిక ఎన్నికల సమరంలో అభ్యర్థుల మధ్య పోరు హోరాహోరీగా ఉంటోంది. చిత్తూరు జిల్లాలో అభ్యర్థులు ప్రచారంలో బిజీగా ఉంటున్నారు. పూతలపట్టు విషయానికొస్తే.. రెండు సార్లు వరుస విజయాలతో దూకుడు మీద వున్న వైసీపీ హ్యాట్రిక్ కోసం పావులుకదుపుతోంది. ఎలాగైనా నెగ్గాలనే పందాలో టీడీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరికతో జోష్‌మీద అభ్యర్థి పర్యటిస్తున్నారు. ఇంతకీ నియోజకవర్గంలో పట్టు ఎవరు సాధిస్తారో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



ప్రజాశక్తి-పూతలపట్టు: చిత్తూరు జిల్లాలో ఎస్సీ నియోజకవర్గమైన పూతలపట్టు అభ్యర్థుల విజయంపైనే అందరి దృష్టి నెలకొంది. నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాలతో ఇరు పార్టీలు గెలుపు నాదంటే నాదని భావిస్తున్నారు. మండల స్థాయి కేడర్ నుంచి తామే అభ్యర్థి అన్న విధంగా కసిగా కనిపిస్తున్నారు. జోరుగా ప్రచారాల్లో సాగిపోతూ ఓటర్లను ప్రసన్నం చేసుకొనేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. నిశ్శబ్ద ఓటర్లను తమ వైపు తిప్పుకోవడానికి మల్ల గుల్లాలు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ ఎన్నికలు ఉత్కంఠ రేపుతోంది.

పునర్విభజన తరువాత విజయాలు ఇలా..

1999 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పూతలపట్టు ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడింది. నియోజకవర్గ పరిధిలో ఐరాల, తవణంపల్లి బంగారుపాళ్యం, యాదమరి, పూతలపట్టు ఐదు మండలాలు ఉన్నాయి. 1999లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రవి, ప్రత్యర్థి లలితకుమారిపై విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి సునీల్ కుమార్ 950 అతి స్వల్ప ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2014లో జరిగిన ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎంఎస్ బాబు విజయం సాధించారు. ఈ మారు కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలన్న భావనతో వైసిపి అడుగులు వేస్తోంది. వైసీపీకి చెక్ పెట్టి సీను మార్చాలని టీడీపీ భావిస్తోంది.

విజయంపై ధీమాలో టీడీపీ..

గత వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.ఎస్ బాబు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. రెండు పర్యాయాలు అతి స్వల్ప మెజారిటీతో ఓటమిపాలైన టీడీపీ ఈ మారు విజయం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తోంది. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు బరిలో ఉండటం వద్ద వైసీపీ ఓట్లు చీలే అవకాశం ఉందని, తద్వారా టీడీపీకి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ఆ పార్టీలో ధీమా కనిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి కలికిరి మురళిమోహన్ జోరుగా ప్రచారంలో పాల్గొంటున్నారు.

ప్రచారంలో బిజీగా కాంగ్రెస్ అభ్యర్థి..

ఎన్నికలకు అతి తక్కువ సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు బరిలోకి దిగారు. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రచారం చేస్తున్నారు.

తమ విజయానికి డోకా లేదంటున్న వైసీపీ

పూతలపట్టు నియోజకవర్గంలో 262పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో సుమారు 32పోలింగ్ కేంద్రాలు టీడీపీ ఏకపక్ష పోలింగ్ కేంద్రాలుగా ఉన్నాయని.. ఇందులో 23 పోలింగ్ కేంద్రాలను మార్చడం జరిగిందని తద్వారా ఈ పోలింగ్ కేంద్రాల్లో తమకు ఓటింగ్ శాతం పెరుగుతుందని వైసీపీ అంచనా వేసుకుంటోంది. ఏది ఏమైనా మరో 15రోజుల్లో విజయం ఎవరిది అన్నది తేలనుంది.

టీడీపీ అభ్యర్థి కలికిరి మురళిమోహన్

కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ బాబు

వైసీపీ అభ్యర్థి సునీల్‌కుమార్

ఓటు హక్కును వినియోగించుకుందాం

- సెల్ఫీ బూత్ పాయింట్‌లో ఫొటో, బైక్‌ర్యాలీ
- ప్రజాస్వామ్య పండుగలో భాగస్వామ్యమవుదాం
- ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'మే 13న జరిగే పోలింగ్‌లో ఓటు హక్కును నిర్భయంగా, నిష్పాక్షికంగా ఓటు హక్కును వినియోగించుకుందాం.. ప్రజాస్వామ్య పండుగలో అందరం భాగస్వామ్యమవుదాం' అని ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో స్వీప్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతి ఎంఆర్‌పల్లి సర్కిల్ నుంచి లక్ష్మీపురం సర్కిల్ వద్దమున్సిపల్ కమిషనర్ అదితిసింగ్‌తో కలిసి విద్యార్థులు, అధికారులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. సంతకాలు చేయించారు. అనంతరం సెల్ఫీ బూత్ పాయింట్‌లో ఫొటో దిగి బైక్‌ర్యాలీని ప్రారంభించారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో, బై ఎలక్షన్లలో పోలైన ఓటింగ్ శాతానికి మించి జిల్లాలో ఈ సార్వత్రిక ఎన్నికల్లో 90 నుంచి 95 శాతం ఓటింగ్ జరిగేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టామన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఎథికల్ ఓటింగ్ వేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి మురళీకృష్ణ, మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ అమరయ్య, డిప్యూటీ కమిషనర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు.

సంతకం చేస్తున్న తిరుపతి నగర కమిషనర్

సత్యవేడు నియోజకవర్గంలో ఆకస్మిక తనిఖీలు

సత్యవేడు నియోజకవర్గంలోని పలు పోలింగ్ కేంద్రాలను, స్ట్రాంగ్‌రూమ్‌లను, పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్, తదితర ఎన్నికల సంబంధిత అంశాలను జిల్లా ఎన్నికల అధికారి ఆదివారం సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీ చేశారు. 169 సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం, పిచ్చాటూరు మండలాల్లో పోలింగ్ కేంద్రాలు, ఇంటీరిం స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించారు. సెక్టార్ అధికారులు, బిఎల్‌ఒలతో మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బందోబస్తు సక్రమంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్‌పి శ్రీనివాసరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు ఈఆర్ఒ నరసింహులు, నారాయణవనం తహశీల్దార్ శంకర్‌రావు పాల్గొన్నారు.

తిరుపతిలో జనసేన జెండా ఎగరాలి: ఆరని

ఆత్మీయ సమావేశంలో నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: బలజ సామాజిక వర్గం ఐక్యంగా పవన్‌కళ్యాణ్‌ను బలపరిచి తిరుపతి ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు గెలిపించడంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. వైసీపీలో రాయసీమకు ఒక్క సీటు కేటాయించకుండా బలిజలను అవమానించిందని ఆయన ఆరోపించారు. బలిజ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో బలిజల ఆత్మీయ సమావేశం జరిగింది. సమావేశానికి తిరుపతిలోని బలిజలు పెద్దఎత్తున హాజరైయ్యారు. సమావేశంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌లను సభ్యులకు బాస్ అధ్యక్షులు మఠం సురేస్ బాబు పరిచయం చేశారు. ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమలో ఒక్క టిక్కెట్ కూడా బలిజలకు ఇవ్వకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి అవమానించారన్నారు. టీడీపీ హయాంలో బలిజ భవన్‌కు స్థలం కేటాయింపుతో పాటు నిధులు కేటాయించినా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఆయన విమర్శించారు. బలిజ భవన్‌కు కేటాయించిన స్థలంలో ఐదు సెంట్లు ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పిఎ ఆక్రమించాడని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే బలిజ భవన్ నిర్మాణం చేపట్టి వెంటనే పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరుపతిలో జనసేన జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సినీ నిర్మాత ఏఎం రత్నం, జనసేన ప్రధానకార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, దాసరి రాము, ఊక విజయ్ కుమార్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జేబి శ్రీనివాస్, క్రికెట్ విజయ్, సరితా నాగరాజు, డాక్టర్ కరుణానిధి, కంచి ప్రకాష్, ముక్కు సత్యవంతుడు, సామంచి శ్రీనివాస్, ఆరని పురుషోత్తం, సోమల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి 'ఎండ' ఎఫెక్ట్

- సూర్యోదయం నుంచే తట్టుకోలేని వేడి
- రాత్రుల్లోనూ తప్పని ఉక్కపోత
- ఉదయం, సాయంత్రాల్లోనే ఇంటింటి ప్రచారం

'ఎండ' మండుతోంది... ఓటేయ్యండయ్యా..

మండే ఎండలో ఏడు పదుల వయస్సులో ఎన్నికల ప్రచారం చేస్తున్న తిరుపతి మాజీ ఎంపీ, ప్రస్తుత అభ్యర్థి చింతామెహన్

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఎండలు మండుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే తన ప్రతాపాన్ని చూపుతోంది. సూర్యోదయం నుంచే వేడి సెగలు మంటలు పుట్టిస్తున్నాయి. తిరుపతిలోనే శుక్రవారం రికార్డు స్థాయిలో 45.7 డిగ్రీలు సెంటీగ్రేడ్ నమోదు కావడం గమనార్హం. రాత్రుల్లోనూ 30 డిగ్రీల సెంటీగ్రేడ్ నమోదవుతూ ఉక్కపోతను పెంచుతోంది. వేడిగాలులతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. బయటకు పోలేని పరిస్థితి.. ఇంట్లో ఉండలేని అవస్థలు.. దీనికితోడు సార్వత్రిక ఎన్నికలూ ఇపుడే వచ్చాయి. దీంతో అభ్యర్థులు, పార్టీల అనుచరగణం ఉదయం 8 నుంచి 11 గంటల వరకూ, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఆపసోపాలు పడుతున్నారు. ప్రచారాల్లో నీళ్ల ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు వందల సంఖ్యలో ఖర్చయిపోతున్నాయి. ప్రచారం చేసేవారు కూడా ఎక్కడ నీడ కనిపిస్తే అక్కడ కూర్చుండిపోయి, కదులుతూ ఉండటం కనిపిస్తోంది.

సాధారణంగా వేసవి కాలం ఏప్రిల్, మే, జూన్ వరకు ఉంటాయి. అందుకే విద్యాసంస్థలకు ఏప్రిల్ చివరి వారం నుంచి జూన్ రెండో వారం వరకు వేసవి సెలవులు ప్రకటిస్తారు. కానీ ఏడాది మార్చి మొదటి వారం నుంచే ఎండలు మండుతున్నాయి. ఏప్రిల్‌లోనే మే నెలలో నమోదయ్యే ఉష్ణోగ్రతల కంటే అధికంగానే ఉంటున్నాయి. ఇక మే నెల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతోంది. మే నెల రోహిణి నక్షత్రంలో రోళ్లు కరిగేలా ఎండలు ఉంటాయని పడమటి మండలాల్లో సామెత. అలాంటిది ఏప్రిల్ రెండో వారంలోనే అంతకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గత వారం రోజులుగా జిల్లాలో 42 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదవుతోంది. శుక్రవారం రికార్డు స్థాయిలో ఏకంగా 45.7 డిగ్రీలు నమోదైంది. మండే ఎండలకు తోడు విపరీతమైన వేడి గాలులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. పక్షం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు సరాసరి 44 డిగ్రీల సెంటీగ్రేడ్, రాత్రి ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలు నమోదవుతోంది. ఎండకాలంలో వృద్దులు, పిల్లలు, మహిళలు మధ్యాహ్నం పూట బయట తిరగొద్దు, పనులేవైన ఉంటే ఉదయాన్నే పూర్తి చేసుకోండి, సాయంత్రం 4 తర్వాత తిరిగి వీధుల్లోకి రావాలని నిపుణులు, వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉంది. కానీ ఈ ఏడాది ఆ మాట కూడా అనలేకపోతున్నారు. ఉదయం 6 గంటలకే సూర్యుడి ప్రతాపం బయటపడుతోంది. 9 గంటలకే ఉక్కపోత అధికమవుతోంది. సాయంత్రం 6 గంటలైనా ఎండ ప్రభావం తగ్గడం లేదు. రాత్రుళ్లోని ఉష్ణోగ్రతలు తగ్గకపోవడం, దీనికి తోడు వేడిగాలులు వస్తుండడంతో ఇళ్లల్లో ఉండేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. బయట తిరుగలేక, ఇళ్లలోనూ ఉండలేక ఏమిటి ఈ పరిస్తితి అంటూ బెంబేలు పడుతున్నారు. ఏప్రిల్ రెండో వారంలోనే ఇలా ఉంటే మే నెల మాటేంటంటూ బిక్కుమోహం వేస్తున్నారు. రాబోవు రోజుల్లో మరింత అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. భవిష్యత్తుల్లో ఉష్ణోగ్రతలు ఇంతకింతకు పెరగతాయే తప్ప తగ్గే పరిస్థితి లేదు. రాబోవు రోజుల్లో ఎండ తీవ్రతను తట్టుకునేలా పలు జాగ్రత్తలు తీసుకుని, తాజా పండ్ల రసాలు సేవిస్తూ, వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని పలువురు నిపుణులు ప్రజలకు ప్రచార మాధ్యమాల ద్వారా సూచనలు, సలహాలు అందిస్తున్నారు. ప్రజలు వాటిని పాటించి, వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఎన్నికల సమయం కావడంతో అటు ప్రభుత్వం, అధికార యంత్రాంగం ప్రజలకు ఉపశమన మార్గాలను అందజేస్తారని కోరుకుందాం.

'సిత్రం'

కోకోకోలా.. సూపర్

వేసవి తాపం తట్టుకోలేక సేకరణ : సురేష్

ఇలాంటి ఎండలు ఎపుడూ చూడలేదు

వెంకటయ్య, ఎర్రమిట్ట, తిరుపతి

నా వయస్సు 92 సంవత్సరాలు. నా జీవితంలో ఇలాంటి ఎండలు నేను ఎపుడూ చూడలేదు. నేను ఇప్పటి వరకు తిరుపతి వీధుల్లో కాలినకడతోనే తిరుగుతుంటాను. స్కూటర్ తోలడం కూడా రాదు. తప్పని సరి అయితే ఆటోలకు వెళ్ల తా. ఎండా కాలంలో ఎద్దైన పని ఉంటే తెల్లవారుతోనే వెళ్లి పనిముగించుకుని, 10, 11 కంత ఇంటికొ చ్చేసేవాడిని, కా నీ పది రోజులుగా తెల్లరుజాము నుంచే ఎండలు ఎక్కువగా ఉండడంతో ఇంటిలోనే ఉండా. నిద్రలేచి నప్పటి నుంచి సెమటలే. ఇంటిబయట చెట్ల కింద కూర్చునే గడిపేస్తున్నాం.

వేడికి తట్టుకోలేకపోతున్నాం

కె.చిన్నక్క, వినాయకనగర్, తిరుపతి రూరల్

గత వారం, పది రోజులుగా ఎండలు మండుతున్నాయి. రెండు మూడు రోజులుగా మరీ విపరీతంగా ఉక్కపోత. అడుగు బయట వేయాలంటే భయమేస్తుంది. పనులకు వెళ్లితే తప్ప పూటగడవని మాబోటి పేదల పరిస్థితి దారుణంగా ఉంది. తిరుపతిలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ప్రతి ఏడాది తప్పకుండా చూసేదాన్ని. ఎండలకు భయపడి వెళ్లలేదు. రాత్రి 7 గంటలపైనా వచ్చి స్వామివారి ఊరేగింపు చూస్తున్నాం. ఎండకాలం పోయే వరకు బతుకుతామా అని భయమేస్తోంది.

చంద్రగిరి టీడీపీలో జోష్

- వైసీపీని వీడిన బడా నేతలు
- నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-రామచంద్రాపురం (తిరుపతిరూరల్): చంద్రగిరి టీడీపీలో ఫుల్ జోష్ కనిపిస్తోంది. బడా నేతలంతా వైసీపీని వీటి టీడీపీలో చేరుతున్నారు. ఆదివారం నారాలోకేష్ సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు రమణ, చంద్రగిరి మాజీ జెడ్పీటీసీ సరిత రమణమూర్తి, పుదిపట్లకు చెందిన రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ సర్పంచ్ బడి సుధాయాదవ్, తిరుపతి రూరల్ మండలం మార్కెట్ యార్డు ఛైర్మన్ వీరపల్లి గణపతి నాయుడు, శ్రీనివాసపురం వైస్ సర్పంచ్ బి.సునీల్, వైసీపీ సింగిల్ విండో డైరెక్టర్ మునికృష్ణా రెడ్డి, ఎంపీటీసీలు వినోద్‌కుమార్, మణ్యం శ్రీకాంత్, వైస్ సర్పంచ్ మునిరత్నం నాయుడు, వైసీపీ సీనియర్ నేత ఎస్. ధనంజయ రెడ్డి, మల్లంగుట మాజీ సర్పంచ్ దిలీప్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జల్లా నాగార్జున యాదవ్ తదితరులు

ఆదివారం చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో ఉండవల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న నాయకులు

చంద్రబాబును కలిసిన మారంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

చంద్రబాబును కలిసిన మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి -కోట : కోట మండలం దొరువు కట్ట గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయ కులు మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి గూడూరు వద్ద చిల్లకూరు క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న వరగలి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గూడూరు డివిజన్ స్థాయిలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్ కుమార్ విజయాని కృషి చేస్తానని చంద్రబాబుకి తెలిపానని వివరించారు.

కరపత్రాలు అందిస్తున్న కోట చంద్రశేఖర్

నాయీ బ్రాహ్మణ సాధికారత చంద్రన్నకే సాధ్యం: కోట చంద్రశేఖర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భారతీయ సమాజంలో ప్రత్యేక స్థానం కలిగిన వెనుకబడిన సామాజిక వర్గంగా గుర్తింపబడిన నాయీ బ్రాహ్మణుల సాధికారత చంద్రన్నకే సాధ్యమని ఆ పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన బిసి డిక్లరేషన్ లో నాయీ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధికి ప్రకటించిన హామీ లను వివరిస్తూ ఆదివారం పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఓట్లు వేసి అఖండ విజయాన్ని అందించమని పట్టణంలోని నాయీ బ్రాహ్మణులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ ఏ గోపి, కో కన్వీనర్ డి కృష్ణమూర్తి, మహేంద్ర, రమేష్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మహేష్,శంకర్ పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస ఆచారి మృతి

ఏపీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సీనియర్ జర్నలిస్టు పలు పత్రికలలో వార్త కథనాలతో తనదైన శైలిని చాటుకున్న శ్రీనివాస ఆచారి అనారోగ్యం తో మృతి చెందారు. ఆయన మృతి పట్ల తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంచి సౌమ్యుడిగా ఆప్యాయంగా ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ హఠాత్తుగా శ్రీనివాసాచారి తనువు చాలించారన్న సమాచారం తెలుసుకున్న సీనియర్ జర్నలిస్టులు తమ సంతాపం తెలిపారు. శ్రీనివాస ఆచారి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వలిగలం గోపి సంతాపం ప్రకటించారు. సోమవారం సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస ఆచారి దహన క్రియలు తిరుపతి జ్యోతి టాకీస్ వద్ద ఉన్న నివాసం నుండి ప్రారంభమవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

నాటు సార స్థావరాలపై దాడి

ప్రజాశక్తి - రామకుప్పం: మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కాపు సార స్థావరాలపై ఆదివారం దాడి జరిపినట్లు రామకుప్పం ఎస్సై శివకుమార్ తెలిపారు. అడ్డగట్ట తండా, కర్ణలకుంట తండా గ్రామాల చుట్టు పక్కల గల అటవీ ప్రాంతంలో ఉన్న సారా స్థావరాలపై దాడి చేసి సుమారు రూ.42, 500 విలువచేసే 500 లీటర్ల సారా ఊట, అక్కడ ఉన్న పరికరాలను ధ్వంసం చేశామన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఇంతటి వారైనా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

ప్రధానోపాధ్యాయునికి సన్మానం

ఉద్యోగ విరమణ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పని చేస్తున్న తుంగ నాగరాజ ఈ ఏడాది మే నెలలో పదవీ విరమణ చేపట్ట నున్నారు. విద్యార్థు లు సహచర ఉపాధ్యా యులు మిత్రులు, స్నేహితుల మధ్య ఉద్యోగ విరమణ వేడుకలు చేసుకోవాలన్న ఉద్దేశంతో సోమల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉద్యోగ విరమణ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి సోమల ఎంఈఓలు శ్రీరాములు, శివ రత్నమ్మ, పెద్దపంజాణి ఎంఈఓ తులసీరామ్, చౌడేపల్లి ఎంఈఓ తిరుమల, ప్రధానోపా ధ్యాయుల అసోసి యేషన్ మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, నంజంపేట ప్రధానోపా ధ్యాయురాలు కుసుమాంబ, పుంగనూరు వైద్యులు ప్రభాకర్ హాజరై తుంగ నాగరాజ ఉద్యోగ విరమణ వేడుకలను నిర్వహించారు. తుంగ నాగరాజా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోమల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం హరినాథ్, పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతిశ్వరుడు, ప్రేమాంబ, పాఠశాల సిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్‌లు వితరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి రోటరీ క్లబ్ , లిబర్టీ స్టైల్స్ జనరల్ మేనేజర్ రమేష్ బాబు సంయుక్తంగా ప్రసూతి వార్డుకు పది సీలింగ్ ఫ్యాను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా రోటరీ వైస్ ప్రసిడెంట్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ ఆస్పత్రికి, గతంలోనూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చాలా సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. అనంతరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మయూరి శ్యాం యాదవ్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశమిచ్చిన సూపరింటెండెంటు డాక్టర్ షారీనాకి, ఇన్‌ఛార్జి సూపరింటెండెంటు డాక్టర్ రాజాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలు పుతున్నా మన్నారు. సీనియర్ రోటరి యన్ దశరథ రామిరెడ్డి మాట్లా డుతూ గూడూ రు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు సేవ చేయడానికి తమ రోటరీ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి , డాక్టర్ రాజా , డాక్టర్ రాఘవేంద్ర , డాక్టర్ మధుసూదన్ , సీనియర్ రొటేరియన్ దశరథ రామ్ రెడ్డి , సెక్రెటరీ శ్రావణ్ కుమార్ , బాలకృష్ణ రాజు, జిజి నాయుడు , టీవీ రవికుమార్ జగదీష్ నాయుడు బలరాం రెడ్డి పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేస్తున్న దాతలు

రేపు మేరిగ మురళీధర్ నామినేషన్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 23వ తేదీ గూడూరు పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో పూజలు నిర్వహించి ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నానని ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తరలిరావాలని గూడూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లోని వైసీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని 23వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. తన విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దేవసేనమ్మ, నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయ్ కుమార్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వాయు గండ్ల నాగరాజు, తాళ్లూరు శ్రీనివాసులు, అన్ని మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గూడూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేరిగ మురళీధర్

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

'అవినీతికి చిరునామా మధుసూదన్ రెడ్డి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అవినీతికి చిరునామా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అనీ, అలాంటి వ్యక్తి బొజ్జల కుటుంబంపై అవినీతి ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని టిడిపి నేతలు ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ లో టిడిపి నేతలు ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఐదేళ్లలో మధుసూదన్ రెడ్డి అవినీతి అనంతమనీ, 30 ఏళ్ల చరిత్రలో బొజ్జలది అభివృద్ధి మంత్రమని నాయకులు కితాబిచ్చారు. బొజ్జల కుటుంబంపై విమర్శలు చేయడం మానకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విజయ్ కుమార్ నాయుడు, కాసరం రమేష్, మిన్నల్ రవి, పేరం ధనంజయులు నాయుడు, తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి -నాయుడుపేట: నాయుడుపేట మండలం షుగర్ ఫ్యాక్టరీ వద్ద స్వర్ణముఖి నది సమీపంలోని శ్రీశ్రీ శరవణ భవ మల్లికాంబ ఆశ్రమం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, ప్రముఖ హోమి యో వైద్య నిపుణులు డాక్టర్ రంగనాథ్, శ్రీలక్ష్మి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్, పనమనా లజిస్ట్ వైద్య నిపుణులు సుమిత్ర కృష్ణ, అమాస కుటుంబ సభ్యులు సహకారంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య నిపుణు రాలు వెంకటముని కంటి వైద్య పరీక్షలు నిర్వ హించారు. నెల్లూరుకు చెందిన హోమియో వైద్యులు రంగనాథ్, శ్రీ లక్ష్మీ ఆయుర్వేద వైద్య పరీక్షలు నిర్వహించి భక్తులకు హోమియో మందులు అందించారు. పెనమనాలజిస్ట్ డాక్టర్ సుమిత్ర కృష్ణ వైద్య సలహాలు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు అమాస శివ నారాయణ, రామ్ నారాయణ, అమాస కుటుంబ సభ్యులు అన్ని వసతులు, భోజనాలు ఏర్పాటు చేశారు.

నామినేషన్‌కు రండి..

మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి పిలుపు

ప్రజాశక్తి-గంగవరం: టీడీపీ పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా సోమవారం అభిమానులు, శ్రేణులు హాజరవ్వాలని మాజీ మంత్రి అమర నాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 10గంటలకు ఈ కార్యక్ర మం ఉంటుందని తెలిపారు. ముందుగా పట్టణంలోని ఓం శక్తి ఆలయంలో పూజల అనంతరం ర్యాలీగా అయ్యాకన్నా వీధి, బజారు వీధి, జవిలివీధిల మీదుగా బయల్దేరి ఆర్డీవో కార్యాలయంకు చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. వివి మహల్ సమీపంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించ నున్నారు.

పెద్దిరెడ్డిని విమర్శించే నైతిక హక్కు కిరణ్‌రెడ్డికి లేదు

వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ సర్దార్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించే నైతిక హక్కు మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డికి లేదని వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ సర్దార్ తెలిపారు. ఆదివారం చిత్తూరు పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కిరణ్‌కుమార్‌రెడ్డి వాఖ్యలను ఖండించారు. కలిసి ఉండే రాష్ట్రాన్ని విడగొట్టిన రాష్ట్ర ద్రోహి కిరణ్‌రెడ్డి అని తీవ్రంగా విమర్శించారు. మతతత్వాలను ప్రేరేపించే పార్టీలో కొనసాగుతూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం నీచంమని మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసం తమ్ముడు ఒక పార్టీలో అన్న ఒక పార్టీలో కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో సీఎం పదవి కోసం సోనియాగాంధీ, చిదంబరం కాళ్లు పట్టుకున్న నీచ చరిత్ర అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సీఎం జగన్మోహన్‌రెడ్డి తరువాత రాష్ట్ర ప్రజలు పెద్దాయనగా పిలుస్తున్నారని పేర్కొన్నారు. తమ నాయకులను రెచ్చగొట్టేలా కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడితే తగిన శాస్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో 31వ డివిజన్ కన్వీనర్ ప్రకాష్, ఇన్‌ఛార్జ్ రషీద్, వైసీపీ స్టేట్ పబ్లిక్ కార్యదర్శి రాజా పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న సయ్యద్

సౌకర్యాల కొరత

- బస్సుల రాక ఆలస్యం
- ఎండ తీవ్రతకు ప్రయాణికుల అవస్థలు
- ఇదీ పాకాల ఆర్‌టిసి బస్టాండు దుస్థితి

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బస్టాండులో సౌకర్యాల కొరత సమస్య వెంటాడుతోంది. వేసవి తీవ్రత ఎక్కువగా వున్నా ఫ్యాన్లు తిరగవు. ఉక్క పోతకు భరించలేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు సమయానికి రావాల్సిన బస్సులు ఆలస్యంగా వస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నిస్తే కంట్రోలర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు.. దీంతో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి.. ఇదీ పాకాల బస్టాండు దుస్థితి..

ఎండకు భరించలేక అవస్థలు

ఓ పక్క ఎండ తీవ్రతకు ప్రయాణికులకు అవస్థలు పడుతున్నారు. పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో ఫ్యాన్లు మాత్రం తిరగడం లేదు. 40 లక్షల రూపాయల వ్యయంతో పాకాల బస్టాండ్ ని అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నా ఇక్కడ ప్రయాణికుల అవస్థలు మాత్రం వర్ణణాతీతంగా వున్నాయి. ప్రయాణికులను ఏ అధికారీ పట్టించుకున్న పాపాన పోలేదు. పాకాల బస్టాండ్లో రోజుకి వేల మంది ప్రయాణం చేస్తూ ఉంటారు. బస్సులు రాకపోయినా, బస్సులు ఆలస్యం అయినా ప్రయాణికులు బస్టాండ్‌లో వేచి ఉంటారు. వేచి ఉన్న ప్రయాణికులకు ఇక్కడ ఎలాంటి వసతి లేదు. ముఖ్యంగా ఫ్యాన్లు తిరగవు. బస్సులు ఏ సమయానికి వస్తాయో..ఏ సమయానికి వెళతాయో చార్ట్ కూడా ఉండదు. ఎంక్వైరీలో అడిగి తెలుసుకుందామనుకున్నా అధికారులు అందుబాటులో ఉండరు. ఉన్నా సమాధానం సరిగా చెప్పరు. ఇలా పాకాల బస్టాండ్ లో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం. పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పాకాల ఆర్టీసీ కంట్రోలర్ , సిబ్బందిని, అధికారులను ప్రయాణికులు ప్రశ్నిస్తే 'మాకు ఫ్యాన్లు వేయాల్సిన అవసరం లేదు..। అని కంట్రోలర్, సిబ్బంది చెప్పడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అక్కడ పనిచేస్తున్న కంట్రోలర్ పై ఎన్నో ఫిర్యాదులు వచ్చాయని స్థానికులు అంటున్నారు. తిరగని ఫ్యాన్లతో ఉక్కపోతతో ప్రయాణికులు అల్లాడుతున్నా ఏ మాత్రం స్పందించడంలేదు. 40 లక్షల రూపాయలతో పాకాల బస్టాండ్ ని అభివృద్ధి చేసామని చెప్పుకుంటున్నారు ..కానీ పాకాల ఆర్టీసీ బస్టాండు చేసిన అభివృద్ధి ఇదేనా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికుల అవసరాలను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

ఖాళీగా ఉన్న కంట్రోలర్ సీటులో వ్యక్తి కూర్చొన్న దృశ్యం

బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

స్థానికుల పెత్తనం

పాకాల ఆర్టీసీ బస్టాండ్‌లో కంట్రోలర్ రూమ్ లో అధికారి లేనప్పుడు, అధికారి సీట్లో కూర్చుని ఉన్న వ్యక్తి అక్కడ ఉన్న షాపు యజమానులపై, ప్రయాణికులపై అజమాయిషీ చేస్తున్నాడు. ఇంతకీ ఇతను ఎవరు ఇతనికి ఏమి సంబంధం? అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రయాణికుల సమస్యలు పరిష్కరించి, కంట్రోలర్ కానీ కంట్రోలర్ పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

విజయభాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

పార్టీలోకి వచ్చారని సన్మానం..

ప్రజాశక్తి-గంగవరం: పలమనేరు పట్టణానికి చెందిన పలు వురు ప్రముఖులు టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సత్యవేడు నియోజకవర్గ ంలో జరిగిన చంద్రబాబు కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన పెద్దపంజాని మండలం మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, ఇంకా పలువురు నేతలను ఆదివారం పలమనేరు టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

కృంగిన కల్వర్ట్.. కానరాని అధికారులు..

- స్తంభించిన రాకపోకలు- వాహన చోదకులు, పాదచారులకు ఇక్కట్లు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: భారీ వాహనాల కారణంగా మండలంలోని ఎన్టీఆర్ నగర్ సమీపంలో శ్రీకాళహస్తి–చెన్నై రహదారి పంట పొలాల కాలువ పై నిర్మించిన కల్వర్ట్ కృంగిపోయింది. ఈ కారణంగా కొంత కాలంగా భారీ వాహన రాకపోకలు ఆగిపోయాయి. ఓవైపు కల్వర్టు కృంగి ప్రమాద స్థాయిలో ఉంటే ప్రయాణికులు భయందోళనతో అటుఇటు రాకపోకలు సాగిస్తున్నారు. ఓవైపు 70 శాతం పడిపోయి ంది. ఈ పరిస్థితుల్లో కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు అటుఇటు భయాందోళన మధ్య రాకపోకలు సాగి స్తున్నాయి. కల్వర్టు దుస్థితి విషయం తెలిసినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఈ మార్గం ద్వారా అనేక కంపెనీలకు కార్మికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రస్తుతం వారు ఇబ్బందులకు గురి అవుతున్నారు. భారీ వాహనాలు, అధిక రోడ్డుతో వస్తున్న టిప్పర్లు అక్కడక్కడా ఆగిపోయాయ. మండ లంలోని ఈ దారిపై భారీ సంఖ్యలో వాహనాలు భారీ బరువుతో సత్యవేడు శ్రీ సిటీ మార్గాలకు, చెన్నై మార్గంలో సైతం వెళుతుంటాయి. అధిక బరువు భరించలేని స్థితిలో కల్వర్టు కూలిపోయింది. క్వారీల భారీ వాహనాలు ఈమార్గంలో వెళు తున్నాయి. గతంలో ఎన్నిసార్లు పత్రికలల్లో కథనాలు వచ్చినా స్పందన లేదు. ఇకనైనా అధిక బరువుతో వస్తున్న క్వారీ వాహనాలను ఈ మార్గంలో నిలిపి వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. లక్షలు గడించే క్వారీ యజమానులకు ఈ కల్వర్టుకు మరమ్మతులు చేయడం పెద్ద ఖర్చుతో కూడుకున్న పని కాదని పలువురు అంటున్నారు. నిరుపేదలైన రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు, కర్షకులు ఇదే మార్గంలో వారి వారి కంపెనీ లకు చేరుకోలేకపోతే ఆరోజు వారి వేతనం కట్ అవుతోంది. ఇకనైనా అధికారులు ఈ రోడ్డు మార్గాన అధిక బరువు వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వ కూడదని మండల ప్రజలు కోరుతున్నారు.

భారీ వాహనాలతో కృంగిన కల్వర్టు

ఫైల్ ఫొటో

వరుస చోరీలు.. ప్రజలు బెంబేలు

- పనిచేయని సిసి కెమెరాలు - నామమాత్రంగా పోలీసుల గస్తీ

ప్రజాశక్తి-నాయుడుపేట:

నాయుడుపేట పట్టణం లో దొంగలు వరుస చోరీలకు పాల్పడుతు న్నారు. పోలీసుల నామమాత్ర గస్తీ కారణంగా దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. మరో వైపు సిసి కెమెరాలు పనిచేయక మూలన పడటంతో దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారుతోంది. దొంగతనాలు అదుపులోకి రాకపోవడంతో పట్టణ ప్రజలు రాత్రి వేళల్లో ఇళ్లలో నిద్రించాలన్నా, ఇల్లు విడిచి బయట దూర ప్రాంతాలకు వెళ్లాలన్నా భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని నెలల క్రితం తెల్లవారుజామున రెండు, మూడు గంటల ప్రాంతంలో దర్గా రోడ్ లోని బంగారు దుకాణం, ప్రొవిజన్ స్టోర్‌ల షట్టర్లు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డ సంఘటన పట్టణ ప్రజలను భయాందోళనకు గురిచేస్తూ పోలీసులను అయోమయ స్థితిలో పడేసింది. మూడు నెలల క్రితం తిరుమల ఆయిల్ దుకాణం షట్టర్ పగలగొట్టి నగదు దోచుకెళ్లారు. కొద్ది నెలల క్రితం మూడు ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్ల డంతో పాటు ఓ పోలీస్ కానిస్టేబుల్ ఇంట్లో తాళాలు పగలగొట్టి దొంగ తనానికి పాల్పడ్డారు. పోలీసులు గస్తీని ముమ్మరం చేసి చోరీలను నివారించలేక పోతున్నారనే విమర్శలు వెల్లువెత్తు తు న్నాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేయక పోవడానికి తోడు పోలీసు గస్తీ పూర్తిగా లేకపోవడం వల్లే వరస చోరీలు చోటు చేసు కుంటున్నాయని స్థానికులు భావిస్తున్నారు. రెండు రోజులకో సారి పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో దొంగ తనాలకు పాల్పడుతుండడంతో ఏ రోజు ఏ ప్రాంతంలో దొంగతనాలు జరుగుతాయో ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందో అని పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటి కైనా పై స్థాయి అధికారులు మేల్కొని పట్టణంలో నాణ్యత గల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, చోరీలపై ప్రత్యేక నిఘా వేయడంతో పాటు పోలీసు గస్తీ పటిష్టంగా నిర్వహించి దొంగల బారి నుండి ప్రజలను కాపాడాల్సిన అవసరం అధికారులపై వుంది. పోలీసు యంత్రాంగం నిద్రావస్థనుండి మేల్కొని పట్టణంలో పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుని ప్రజల భయాన్ని తొలగించి రక్షణ కల్పించాల్సి వుంది.

ఎస్‌విపురం రోడ్డు గుంతలమయం

- ప్రమాదానికి నిలయం - భయాందోళనలో ప్రయాణికులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వడమాల పేట మండలంలో జాతీయ రహదారి ఎస్‌విపురం బ్రిడ్జి వద్ద రోడ్డు మరమ్మతుకు గురై వాహనాలు రాకపోకలకు ఇబ్బందికరంగా ఏర్పడింది. వాహనం నుండి కిందపడి ప్రమాదాలకు గురై హాస్పిటల్ పాలవు తున్నారు. పలుసార్లు చిన్నపాటి వర్షానికి కూడా వర్షపు నీరు నిండిపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేసి వాహన చోదకులకు న్యాయం చే యాలని కోరుతున్నారు. లేని పక్షంలో వాహనదారులు ఎస్‌వి పురం గ్రామ ప్రజలు కలసి సంబంధిత కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ప్రమాదకర స్థితిలో గుంతల మయమైన రోడ్డు

శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

సప్తగిరులను తలపించిన వసంత మండపం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు ఆదివారం శోభాయమానంగా ప్రారంభమయ్యాయి. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామి వారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతోపాటు పలురకాల మధురఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు. అలాగే పలురకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో సప్తగిరులను తలపించేలా ఈ మండపాన్ని తీర్చిదిద్దారు. ఇందులో భాగంగా శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామి వారు నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. ఉదయం ఆస్థానం చేపట్టారు.

వైభవంగా స్నపన తిరుమంజనం

వసంతోత్సవాల్లో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు శ్రీభూసమేత మలయప్పస్వామి వారికి స్నపన తిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా క్షీర(పాలు), దధి(పెరుగు), మది(తేనె), నారికేళం(కొబ్బరినీళ్లు), హరిద్రోదకం(పసుపు), గంధోదకం (గంధం)తో స్నపనం నిర్వహించారు. వీటితో శంఖధార, చక్రధార, సహస్రధార, మహా కుంభాభిషేకాలను వైఖనసాగమోక్తంగా చేపట్టారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసే పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కోరకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు.

సప్తగిరులను తలపించిన వసంత మండపం

టీటీడీ ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్

శ్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వసంత మండపాన్ని శేషాచల అడవులను తలపించేలా తీర్చిదిద్దారు. ఇందుకోసం 250 కేజీల వట్టి వేరు, 600 కేజీల సాంప్రదాయ పుష్పాలు, 10 వేలు కట్ ఫ్లవర్స్‌తో సుందరంగా రూపొందించారు. పచ్చని చెట్లు, పుష్పాలతోపాటు పలురకాల జంతువుల ఆకతులను ఏర్పాటుచేశారు. వీటిలో పులి, చిరుత, కోతులు, పునుగుపిల్లి, కొండచిలువ, కోబ్రా, నెమలి, హంసలు, బాతులు, హమ్మింగ్ బర్డ్, మైనా, చిలుకలు ఉన్నాయి. ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

నేడు స్వర్ణరథోత్సవం

వసంతోత్సవాల్లో రెండవ రోజైన ఏప్రిల్ 22న ఉదయం 8 నుండి 10గంటల వరకు శ్రీభూ సమేత శ్రీ మలయప్ప స్వామివారు స్వర్ణరథంపై తిరుమాడ వీధులలో ఊరేగుతారు. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు అజెండా కావాలి

సిపిఎం ఎన్నికల ప్రణాళిక విడుదల

ప్రజాశక్తి- పలమనేరు: జనం ముందుకు ప్రజల అజెండాతో సిపిఎం ముందుకు వస్తున్నదని, ఎన్నికలలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్‌తో సీట్లు సర్దుబాటు చేసుకుని ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తెలిపారు. ఆదివారం పలమనేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఎన్నికల ప్రణాళికను వాడ గంగరాజు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విభజన తర్వాత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూనే ఉందన్నారు. ఓ పక్కన ఆదాని అంబానీ వంటి బడా కార్పొరేట్లకు దేశ సంపదని దోచిపెడుతూ మరోపక్క ప్రజల మీద భారాలను మోపుతూ నడ్డి విరుస్తున్నదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల బండారంతో కార్పొరేట్ బిజెపి అవినీతి బట్టబయలైందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం తన తప్పుడు విధానాలను ప్రశ్నిస్తున్న పార్టీల నేతలు మేధావులు హక్కులను ఉద్యమ నేతలను పాత్రికేయులను విచారణ లేకుండా జైలు పాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన వాటానుసైతం మోడీ ప్రభుత్వం ఎగ్గొట్టిందని, రాష్ట్రాల ప్రజలు పరిధిలో ఉండే విద్యుత్తు, విద్య వ్యవసాయం తదితర అంశాలపై కేంద్రమే ఏకపక్షంగా చట్టాలు చేస్తూ అమలుకు ఆదేశిస్తున్నదన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కేంద్ర ఆదేశాలను అమలు చేస్తూ ప్రజల మీద భారాల మోపుతున్నారని, రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీకి ఒక సీటు కూడా ఇవ్వకుండా ప్రజలు తిరస్కరించాలన్నారు. అలాగే జిల్లాలో సిపిఎం బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పలమనేరు ఇండియా కూటమి అభ్యర్థి శివశంకర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు ఓబుల్ రాజు, సురేంద్ర, భువనేశ్వరి, గిరిధర్ గుప్తా, ధనలక్ష్మి, లక్ష్మయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఈక్వెస్ట్ 24

ప్రజాశక్తి- తిరుపతి(మంగళం)

విద్యార్థుల్లో నైపుణ్యతను వివిధ కార్యక్రమాల ద్వారా పెంపొందించడానికి ఎమరాల్డ్స్ విద్యా సంస్థల్లో విభిన్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని ఎమరాల్డ్స్ విద్యా సంస్థల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని నరసింహతీర్థం రోడ్డు మార్గంలో గల ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఈక్వెస్ట్ 24 ను ఘనంగా నిర్వహించారు. ఈక్వెస్ట్ 24 లో భాగంగా స్టాక్ గేమ్, బిజినెస్ క్విజ్, కేస్ స్టడీ, టాలెంట్ హంట్, పివోట్ స్ట్రాటజీ విభాగాలలో పోటీలను నిర్వహించామన్నారు. ఈ ఈక్వెస్ట్ 24 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కళాశాల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింతగా మెరుగుపరచుకోవడానికి అవకాశాలు లభిస్తాయని, తద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈక్వెస్ట్ 24 ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థుల వివరాలను కళాశాల ఉపసంచాలకులు ఎం. మునిరత్నం తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జాఫర్ వల్లి, రమ్యకష్ణ, భానుకిరణ్, భాగ్యలక్ష్మి, అజిత, రమేష్ పాల్గొన్నారు.

ఆర్తి పరాక్‌కు అవార్డును అందిస్తున్న దృశ్యం

ఇరుగువాయిలో ఇండియా కూటమి

ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- పుత్తూరుటౌన్: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నింద్ర మండలంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నగిరి నియోజవర్గం నింద్ర మండలంలో ఇరుగువాయి, జిని కండ్రిగ, బిజి కండ్రిగ, ఆరూరు, కైపాకం, పాదిరి, కళియంబాకం, అత్తూరు, ఒరూరుపేట, ఎం అగరం, కచరవేడు, నెట్టేరి గ్రామాలలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించామన్నారు. గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ బాబు, ఉదయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, కైలాసం, పరంధామన్, పుహలేంది, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, చిరంజీవి రెడ్డి, ఎస్సీ నాయకులు రత్నం, నగిరి రూరల్ ప్రెసిడెంట్ కుమార్, పుత్తూరు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లోహితరాజు, రజనీ దేశప్ప, శివ, దివాకర్, ప్రభాకర్, వెంకటేష్, మహేష్, హరీష్, చిన్ని, సతీష్ రాజా, దేవ, సెంథిల్ తదితరులు పాల్గొన్నారు.

'గంగమ్మ జాతర' వాయిదా పునఃపరిశీలించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: గంగ జాతర వాయిదా సంప్రదాయ విరుద్ధమని, పునః పరిశీలన చేయాలని కాంగ్రెస్ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తాతయ్య గుంట గంగమ్మ జాతర వాయిదా నిర్ణయంపై దేవాదాయ శాఖ, పోలీస్, నగరపాలక సంస్థ, తరతరాలుగా అమ్మవారి విశ్వరూపాన్ని తయారుచేసే, తిరుపతి విశ్వ బ్రాహ్మణ స్వర్ణకారులతో,మట్టిని తీసుకువచ్చే కుమ్మరి వాళ్లతో, వేదికను తయారు చేసే వడ్రంగితో సహా అవిలాల లోని గ్రామ పెద్దలు కైకాల వంశస్తులతో తిరుపతి లోని స్థానిక భక్తులతో వెంటనే జిల్లా కలెక్టర్ పోలీస్ ఉన్నతాధికారులు నగరపాలక సంస్థ కమిషనర్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి స్థానికుల ఆలోచనలను, సూచనలను పరిగణలోకి తీసుకొని ఏకాభిప్రాయంతో జాతర నిర్ణయం తీసుకొని ప్రకటించాలన్నారు. తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతరను ఎన్నికల కారణంగా వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో ఎవరి ఆదేశాల మేరకు వాయిదా నిర్ణయం తీసుకున్నారో స్థానిక భక్తులకు సమాధానం చెప్పాలన్నారు. తాతయ్యగుంట గంగమ్మ జాతరకు వందల సంవత్సరాల చరిత్ర ఉందని, ఆనవాయితీ ప్రకారం అవిలాల చాటింపుతో తిరుపతి జాతర ప్రారంభమవుతుందని, తరతరాలుగా జరుగుతున్న గంగమ్మ జాతర సాంప్రదాయానికి మంగళం పాడేలా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం మహా అపచారం అన్నారు. ప్రపంచ దేశాలలో కరోనా వైరస్ కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయిన సమయంలో సైతం ఆనవాయితీ ప్రకారం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను గంగమ్మ జాతరను ఏకాంతంగా నిర్వహించారున్న విషయాన్ని అధికారులు గుర్తించి సాంప్రదాయం ప్రకారం ఎన్నికలతో సంబంధం లేకుండా పటిష్టమైనటువంటి పోలీస్ బందోబస్తు నడుమ యధావిధిగా తాతయ్యగుంట గంగమ్మ జాతరను నిర్వహించాలన్నారు. ప్రపంచ యుద్ధాలు,ప్రకతి వైపరిత్యాలు వస్తె వాయిదా అనివార్యం అనిపిస్తే సాంప్రదాయ పండుగలను, ఏకాంతంగా కైంకర్యాలను జరిపించి ప్రాయశ్చిత్తము చేసి వేరే రోజులలో ఉత్సవాలు చేసుకునే అవకాశం ఉందనీ మరి అలాంటి పరిస్థితులు తిరుపతిలో లేవని ఎన్నికలకు గంగమ్మ జాతరకు ముడిపెట్టి వాయిదా వేసే అనాలోచిత నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఉగాది, శ్రీరామ నవమి, రంజాన్ లాంటి అనేక పండుగలు ఊరు వాడ నిర్వహించారని, భద్రాచలంతో పాటు ప్రతి శ్రీరాముని దేవాలయంలో ఎంతో వైభవంగా కల్యాణాలు జరిగాయని గుర్తు చేశారు.

విజయానికి కృషి చేస్తాం..

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌ని పలువురు నాయకులు ఆళ్ల రాజేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీహరి, సురేష్, ఆకాష్, అభిషేక్, గిరి, చెన్నయ్య, పెంచల్ నాయుడు, జయ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ మేలు చేస్తాం..: ప్రతిమ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అన్ని వర్గాలకూ సముచిత స్థానం కల్పించి మేలు చేస్తామని టీడీపీ నాయకులు గురజాల ప్రతిమ అన్నారు. ఆదివారం గుడిపాల మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీపశ్రీ, మాజీ జెడ్పీటీసీ సుమతి, మండల మహిళా అధ్యక్షులు ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.